# ఈ కథ కొందరిది

రచన:
శ్రీ టి. ఎస్. ఆనంద్

నా కళ్ళు చెపుతున్నాయి, నిన్ను ప్రేమించానని. లలితా, లలితా. సన్నగా పాడుకుంటూ, పైట జార్చుకుంటూ, పెదవులు పిండుతూ, క్రీగంటచూపులతో రోడ్డునపోయే జనాన్ని ఆకర్షిస్తుంది. ఆ వేశ్యవాడలో ఉన్న ఉమ.

ఆ ఆకర్షణకు, ఆ కైపెక్కించే మాటలకు, అదే ధ్యాసలోవెళ్ళే సరసులకు సుస్వాగతం లభిస్తుంది ఉమ గదిలో. వీధిదీపాలు, వెలిగినలగాయితూ, రాత్రి రెండవఆట విడిచిపెట్టేవరకు ఉమ నిత్యకృత్యం యిలా సరసులకు కైపెక్కించడం, వాళ్ళకి తన శరీరసుఖం యివ్వడం, తద్వారా తన పొట్ట పోషించుకోడం.

ఏమే అన్నా, ఒసేయ్ అన్నా, నడిరోడ్డుమీద పైట పట్టుకొని లాగినా, త్రాగుబోతులు, తిరుగుబోతులు, వగరుబోతులు, దొంగలు, దగుల్బాజాలు ఎందరికి తను కావాలన్నా తను సిద్ధపడాలి. కారణం ఉమ వేశ్య. దారినపోయే దానయ్యలయిన కామదాహంతీర్చే కల్పవృక్షం ఉమ.

ఏరాత్రి ఒంటిగంటకో, తను నిద్రకు ఉపకరిస్తూంది. ఆ మగతనిద్రలో ఏ మగాడైనావచ్చి బేరానికొచ్చాడో, ఆ అలసినశరీరంకి మళ్ళీ పని అప్పగించాలి, తప్పదు. లేదంటే ఓనరు ఊరుకోదు. కాలిదగ్గరకొచ్చిన సిరిని కాల దన్నకూడదంటుంది. ఓప్రక్క తను కాలిపోతున్నా,

తనజీవితంలో యిలాంటి సంఘటనలు దొర్లిపోతున్నాయి.

కాలం తనపని తాను నిర్వర్తిస్తుంది. తనబ్రతుకుతో పెద్దపెద్ద నాయకులదగ్గర్నుండి, ముష్టివాడివరకు, హమీరు నుండి గరీబువరకు, అందగాడి దగ్గరనుండి ఆడ్డంగివరకు చాలామందిని చూచింది. ఎందరెందరి మనస్తత్వాల్లో అర్థం చేసుకుంది.

* * *

ఆరోజు ఉమ ఒంటరిగా ఉంది. ఒళ్లు కాలిపోతున్న జ్వరం. ఓనరమ్మ ఓ రేకుగ్లాసులో యింత టీ, ఒకమాత్ర తీసుకొచ్చి, ఈ మాత్రేసుకొని, ఈ టీనీళ్లు తాగు, జ్వరం గిరం తగ్గిపోతుంది. రేత్రికి బంగాళాకు వెళ్ళాలి. ఆదోళ్ళ కన్నీరు తుడిసెయ్యడానికి, రేపు మీటింగు సెప్పడానికి నాయకులు వచ్చారు. ఈ రేత్రంతా అయనతోగడిపి, తెల్లారేసరికి వచ్చేయ్. యిదిగో పూలు, యిదిగో సెంటు. ఊ, ఊ? రేత్రిడ్యూటికి. కావలసిందంతా చెప్పి వెళ్ళింది ఓనరమ్మ.

ఓనరమ్మ అన్నమాటలకు ఉమకి అసహ్యం అన్పించింది. అసలే జ్వరం, దానితో ఒళ్లునొప్పులు. క్రొవ్వొత్తి, క్రింద చీకటిని భరిస్తున్నా, దానివెలుగు అందరికీ కావాలి. అది కరిగిపోతున్నదన్నవిషయం ఎవరూ పట్టించుకోరు. ఉమ జీవితం అంతే. అనూహ్యంగా కళ్ళవెంబడి కన్నీళ్లు జారి చెక్కిళ్ళను తడిపాయి. గతమంతా కళ్లముందు కన్పించింది ఉమకు.

* * *

కాలేజి విడచిపెట్టి రెండు గంటలయింది. యింతవరకు ఎక్కడున్నావ్? తండ్రి దశరథరామయ్య హెచ్చరికగా అడిగాడు.

స్కూళ్లో స్పోర్ట్స్ ఉంటేనూ....నసిగింది ఉమ.

ఉమా! మొన్నపుట్టి, నిన్న కళ్ళుతెరిచావు, కన్నతండ్రిని మోసం చేద్దామనుకోడం అవివేకం. నీచదువు, సంస్కారానికి - సభ్యతకు పనికివస్తుందని, ఈ దశరథరామయ్య పరువు నిలబెడతావని, తల్లిలేని నిన్ను అల్లారుముద్దుగా పెంచాను. నీలో కొడుకును, కూతుర్నిచూచి ఆనందించగల ననుకున్నాను. కానీ, నువ్వు ఈ తండ్రికీర్తికే....!

నాన్నా, నేనేం తప్పుపని చేయలేదు. తల దించుకొని గొణికింది,

హు! పెరిగే నీవయసు. ఎదిగే నీమనస్సు తప్పొప్పులు పట్టించేవి కావమ్మా, కానీ రేపొద్దున్న ఏ అఘాయిత్యం జరిగినా తల దించుకోవల్సింది ముందుగా నేనేనమ్మా! ఉమా? నాకంతా తెలుసు, ఆ గోపితోకలసి నువ్వు స్కూల్ కే వెళ్లావో, సినిమాకే వెళ్ళావో తెలియదనుకున్నావా! వాడో రోగ్, తల్లి-తండ్రి వాణ్ని ఏనాడో బ్రతికుండగా చచ్చాడనుకున్నారు. వాడితో స్నేహం నీ జీవితానికే శాపం. నామాటవిని, యికనైన బుద్ధిగా మసలుకో, వెళ్ళు లోపలికి- అనునయంగా పలికాడు.

* * *

ప్రతిరోజూ గోపిని చూడందే ఉమ బ్రతకలేనిస్థితికి వచ్చింది.

ఉమ వీధికి ప్రక్కవీధిలో ఉంటున్నాడు గోపి. గోపి తలితండ్రులకు లక్షలకొలది ఆస్తి. పొలాలు-స్వంతయిల్లు

ఉన్నాయి. పైగా గోపి ఒక్కడే కొడుకు. గోపి, తలితండ్రులకు చాలాకాలంవరకు పిల్లలు లేకపోవడంతో, గోపిని దత్తత తీసుకున్నారు. అందుచే, కొందరు గోపిని దత్తుడని పిలుస్తుంటారు. గోపిని దత్తత తీసుకున్నా యింకా పిల్లలు కలగని ఆ తలితండ్రులు యిక పిల్లలు పుట్టరనే ఆశ చావడంతో, అల్లారుముద్దుగా పెంచారు. ఆ పెంపకంలో గోపికి జులాయితనం, పొగరుపోతుతనం అలవడింది. తనంత అందగాడు లేదనేగర్వం, కాలేజికి ఊబుసుపోక వెళ్ళడమేగాని, వెళ్ళి చదివేది ఏమీలేదు. తన అందంతో, తన డబ్బుతో ఉడుకుఆశలు లేపి, ఏవేవో ఆశయాలు కల్పించి, తనులేనిదే జీవితం వృధా అన్పించి, ఉమను వలలో వేసుకున్నాడు.

వాళ్ళిద్దరూ ఎందరికో పార్కుల్లో కనబడ్డారు, బీచ్ షికార్లలో కనబడ్డారు. బడిలోనించి అందరిముందుగా సినిమాహాలుల్లో ప్రక్కప్రక్కన కూర్చొని, ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ కన్పించారు.

ఆడది-మగాడుకలసి ఏడడుగులు నడిస్తే ఆ బంధం విడరానిబంధ మవుతుందంటారు. అలాగే అయింది ఉమ జీవితం. తలవని తలంపుగా ఓరోజు ఓగదిలో శరీరం అదనుతప్పి, వయసు ప్రకోపించి, మనసు ఆశలులేపి వాళ్ళ శరీరాలు ఏకమయ్యాయి,

రోజులు గడిచాయి. గోపి లీలగా కన్పించి ఉమకి చాటవుతున్నాడు. గోపి తనకు దక్కడేమోనని భయం. గోపితో తిరుగుతే! తనబిడ్డ భవిష్యత్ పాడవుతుందేమోనని తండ్రి భయం. కొంపదీసి, ఉమగాని నన్ను పట్టుకుని వదలదా అని గోపీ పిరికితనం. యీ వలయాలతో కాలగమనం సాగిపోతూఉంది.

ఒకనాడు....

గోపిని ఉమ ఒంటరిగా కలుసుకుంది.

గోపీ....

ఊఁ.

నాకు ఒంట్లో బాగుండడంలేదు.


డాక్టర్‌కి చూపిద్దాం.

డాక్టర్ చెప్పేదేమిటో నాకు తెల్సిపోయింది.

ఏమిటది?

నేను, తల్లిని కాబోతున్నాను. ఈవిషయం తెలిస్తే నాన్న గుండెపగిలి చస్తాడు. జీవితంలో నువ్వే సర్వస్వం అనుకున్నాను. అందుకు నీవు కాదనవనే ధైర్యం నాకుంది, గాద్గదికంగా పలికింది ఉమ.

పిచ్చి ఉమా! ఆమాత్రందానికి భయపడితే ఎలా! నాకు నీవు, నీకు నేను. కాదన్నానా! చూడూ! ఈరాత్రికే పట్నం పోదాం. మనపెళ్ళికి నీపెద్దలు-నాపెద్దలు అంగీకరించరు. అందుకనే, యిద్దరంపోయి, అక్కడ హాయిగా బ్రతుకుదాం. నచ్చచెప్పి, ధైర్యంచెప్పి అక్కడ్నుంచి కదిలాడు.




జుపిటర్ వారి అత్యుత్తమమైన తయారింపులు!

• జుపిటర్ ఫైన్ • వెస్టన్ • షోర్
• కూల్‌టెక్స్ • విజయ్ • కాస్మో

మీరు బనియన్లు కొనే ముందు "జుపిటర్" మార్కు వున్నదా అని చూచి కొనండి.

హైదరాబాదు - సికిందరాబాదు మినహా అన్ని చోట్లలో ఏజెంట్లు కావలెను.

తయారించువారు

Grams : JUPITER Phone: 20670

**Jupiter Knitting Company**

Lakshminagar Main Road,

TIRUPUR - 638 602.

పట్నంలో ఓ లాడ్జి అద్దెకు తీసుకుని అందులో ఉంచాడు ఉమని. గర్భనిరోధకమాత్రలు తెచ్చి, నీరసం తగ్గడానికని చెప్పి, నమ్మించి, ఉమకు వేసి, గర్భం పోగొట్టాడు. శరీర నీరసంవల్ల గర్భం పోయిందని నమ్మించాడు.

ఓరోజు....

ఉమా! యిక్కడ నాకొక తెల్సినబంధువు ఒకామె ఉంది. అచ్చటకువెళ్ళి కొన్నాళ్ళు ఉందాం. ఈలోగా వ్యాపారంవిషయం ఆలోచించి, బ్రతుకు తెరువు చూస్తాను అని నమ్మించి, ఒక మిద్దెయింట్లో ఉమని విడచి పెట్టి దనదారి తను చూచుకున్నాడు గోపి.

* * *

తర్వాత తెల్సింది. అది వ్యభిచారగృహమని, అందులో తనని 8 వేల రూపాయిలకు అమ్ముడుపోయిందని. నయాన, భయాన చెప్పి, లొంగదీసి, ఆ వృత్తిలోనికి దింపింది ఓనరు సర్సమ్మ.

తండ్రిమాటను ధిక్కరించినందుకు, పొంగి పొరిలే వయసు అదుపులో పెట్టుకోలేక, భవిష్యత్ ఊహించలేని తనలాంటి అభాగ్యురాలికి తగినశాస్తే జరిగిందని కుమిలి పోయింది. ఏడ్చింది. అయినా, తన దీనకథను అర్థం చేసుకునే దెవ్వరు?

కూతురు పోయిందన్నదిగులుతో, పరువు గంగపాలయ్యిందన్న అవమానంతో, కాకుల్లాంటి లోకులకూతలు భరించలేక, దశరథరామయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకున్న ఉమ గుండె ద్రవించింది, రోధించింది. తన కష్టసుఖాలు అడిగి తెలుసుకున్న కన్నతండ్రిని దూరం చేసుకున్న తన అభాగ్యజీవితానికి విలపించింది.

* * *

కాలం మనసుకున్నగాయాల్ని మాపుతుంది. కరిగిన లోహం అనేకరూపాలు దిద్దుకుంటూ, విచిత్ర వస్తువులుగా తయారవుతుంది.

ఆలాగే ఉమ జీవితం విచిత్రమైంది. వేశ్యబ్రతుక్కి అలవాటు పడిపోయింది.


తనకీలోకంలో ఏడ్చేవాళ్లెవరూ లేరు. సానుభూతి చూపెట్టేవారు అసలే లేరు. తనొక కీలుబొమ్మ. ఆడించి ఆడుకునే ఆటబొమ్మ. అంతే....

ఈగతం ఒక్కసారి స్ఫురణకువచ్చిన ఉమ కళ్ళు చెమర్చాయి. కన్నీటిని తుడుచుకుంది, శరీర రుగ్మతవల్ల నిద్రాదేవి ఒడిలోనికి జారుకుంది.

* * *

రాత్రయ్యింది. ఉమకి జ్వరతీవ్రత ఎక్కువగానే ఉంది. అయినా, అదేమీ కాతరుచేయలేదు సర్సమ్మ! దేశనాయకుని పిలుపు నందుకొని రిక్షా, సర్సమ్మ యింటిముందు ఆగింది.

ఉమా! లే. లే. అదృష్టం వచ్చేసింది లే....



***

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్‌వారి
"మార్చండి మన చట్టాలు"
చిత్రంలో
చంద్రమోహన్ - కళారంజని

***

ఏ మందో-మాకో ఏసుకుంటే అదే పోద్ది. యిలాంటి బేరంపోతే మళ్లీ రాదు. ఎళ్ళెళ్ళు.

నే వెళ్ళలేను.

నలుగురిలో నాపరువుండాల, ఊడాలా? పెద్దోళ్ళతో యిరోదం పెట్టుకుంటే ఈ బతుకూ ఉండదు, కొరాకిళ్ళీ నములుతూ చెప్పి ఊపింది నర్సమ్మ. బలవంతంగాలేపి ముస్తాబవ్వడానికి సిద్ధం చేసింది టాయిలెట్ సామానుతో. రెప్పలు బరువుగాఉన్నా, ఒళ్లు కాలుతున్నా, నీరసం ముంచుకొస్తున్నా అలంకరణ తప్పిందికాదు ఉమకి.

రిక్షావాడు బ్రేకు వదిలాడు. రిక్షా బంగ్లావద్ద ఆగింది.

ఆగదిలో....

బీరు సీసాలు, బ్రాందీ సీసాలు కొద్దిగా అందులో మిగిలి, మిగతా అంతా ఖాళీ అయ్యాయి. మీపని సరే నన్నట్లు బోర్లా క్రింద పడిఉన్నాయ్- శ్మశానంలో ఆఖరి పొగలా ఉంది ఏష్ ట్రేలో సిగరెట్ల పొగ. డబుల్ కాట్ బెడ్ పై మల్లెపూలు పరచిఉన్నాయ్. దానిమీద యిద్దరు నాయకులు ఎరుపెక్కినకళ్ళతో, ఆకలిగొన్న పులుల్లా చూచారు ఉమని.

ఓ! వచ్చావా! రా! నీకోసమే....నీకోసమే....రెడిగా ఉన్నాం అన్నా డొకడు.

మందు తాగుతావా? తాగు. బాటల్ చూపుతూ అన్నాడు మరొకడు.

ఆడది తాగిందంటే, తాగి మీద వాలిందంటే భలే మజాలే. తడబడుతూ అడుగు ముందుకువేశాడు. చేయి పట్టుకొని బెడ్ పైకి విసిరాడు. అవతలవాడు ఉమని అందుకొని ముద్దాడి జాకెట్ చింపాడు.

బాబూ! నావళ్లు కాలిపోతుంది, ఒంట్లో బాగాలేదు, మీకు పుణ్యం ఉంటుంది, వదలిపెట్టండి. దీనంగా బ్రతిమాలింది చేతులు జోడిస్తూ ఉమ.

మా ఒళ్లూ కాలిపోతుంది. దానికి మందు నువ్వే. మా ఒళ్లు చల్లార్చు. తర్వాత నువ్వు చల్లారతావు.

ఇద్దరూ నవ్వారు.

సాధుజంతువుపై క్రూరమృగాలు రెండు దాడిచేశాయి. సాదుజంతువు అలసిపోయింది- గాజులు పగిలాయి. చీర కుచ్చెళ్లు చెదరిపోయాయి. జాకెట్టు పూర్తిగా చిరిగిపోయాయి, శరీరమంతా రాకాసిగోళ్ళ కాట్లు, పెదవులపై రక్తం.

సొమ్మసిల్లి పడింది ఉమ. సన్నగా మూలిగింది. ఆ మూలుగు క్రమంగా ఆగిపోయింది:

కరడుకట్టిన కాళరాత్రి ముగిసింది.

బాలభానుడు తన కిరణాలను దశదిశలా వ్యాప్తి చేశాడు.

నర్సమ్మ గుడిసెకు - బంగ్లాకు మధ్యదారిలో కుప్పతొట్టి వద్ద ఉమ శవం పడిఉంది. ఈగలు ముసురుతున్నాయి. దారినవెళ్ళే జనంలో ఒకడు 'అరె, నర్సమ్మ కంపెనీ లోందిరా ఉమ' అన్నాడొకడు. 'అవునూ! నర్సమ్మ నిన్న ఉదయం ఊరెల్లిందిగా. మరి యిది యిక్కడ చచ్చిందేంటి' అన్నాడు మరొకడు. 'సైడ్‌బేరాని కెళ్ళుంటుంది. ఎవుడితోనో తగవు పెట్టుకొని ఉంటుంది. సానామంది సూసి ఉంటారు. పేణం పోయింది'' యివి అక్కడిమాటలు.

ఒకగంటలో జనం గుమికూడ్డం, ఆధారంలేని ఆ చావుకు కర్తలు ఎవరో తెలియక, ఆ శరీరాన్ని పోస్ట్ మార్టమ్‌కి పంపడం జరిగింది.

* * *

ఉమని, గతరాత్రి అనుభవించిన ఆ దేశనాయకులు — ఉపన్యాసం యిస్తున్నారు. జనం, పాములు ఆలాపించినట్లు ఆడించి ఆస్వరాన్ని వింటున్నారు. దేశంలో ఆడదానికి నిలువనీడలేకపోతుంది. ఒంటరిగాఉన్న ఆడదానిపై అత్యాచారాలు - మానభంగాలు మితిమీరిపోతున్నాయి. వ్యభిచార గృహాలలో ఎంతోమంది విద్యావంతులు, కొన్ని పరిస్థితుల వల్ల లొంగి, పడుపువృత్తికి దిగజారిపోతున్నారు. వాళ్ళని ఆదుకోగల కర్తవ్యం మాలాంటివారి కెంతైనా ఉంది. అందుచేత ప్రజల్లారా! ప్రజల్లో చైతన్యం రావాలి. మానవత్వం మేల్కొలపాలి. రమణీయజీవితాలను ఆదుకోవాలి. బల్లగుద్ది చెపుతున్న ఆ మాటలగారడీలకు ప్రజలు హర్ష ధ్వానాలు చేస్తున్నారు.

ఎక్కడోపుట్టి - మరెవరినోనమ్మి - ఊహించని జీవితాన్ని అనుభవించి, బ్రతికినన్నాళ్ళు చిత్రవధ అనుభవించి, తనువు చాలించిన ఉమలాంటి కథలు కొందరివైన ఈ సంఘంలో ఉన్నాయి. మరి వాటికి కర్తలు ఎవరు? ఎవరు? ఆ పతనానికి కర్తలైనవారికి శిక్ష ఏమిటి? దూరంగా ప్రశ్నిస్తోంది ఉమ ఆత్మ—